శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఒక్క ఛాన్స్ పవన్‌కళ్యాణ్‌కు ఇవ్వండి



**కావలి రూరల్, మే 8 ప్రభాతవార్త** రాబోవు ఎన్నికల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి చూపుతారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మణుక్రాంత్‌రెడ్డి తెలిపారు. జనంలోకి జనసేన 50వ రోజుకు చేరుకున్న సందర్భంగా కావలి రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతిస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ మాట్లాడారు. కావలి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో వుందన్నారు. రోడ్లు, వీధి దీపాలు లేకపోవడం బాధాకరమన్నారు. రాబోవు ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇస్తే మీ గ్రామాలు అభివృద్ధి చేస్తాడని తెలిపారు. కావలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సిద్దు మాట్లాడుతూ అవినీతి అక్రమాల్లో కావలి నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో వుందని దుయ్యబట్టారు. నాలుగు సంవత్సరాల నుండి తుమ్మలపెంట రోడ్డు వేసే దుస్థితి లేదని తెలిపారు. వైకుంఠపురం బ్రిడ్జి, మినీ స్టేడియం శిలాఫలకాలకే పరిమితమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట శేషయ్య, విద్యార్థి నాయకులు విజయ్, హరీష్, తోట సాయి, చంటి, మనోజ్, రావినూతల చిన్నా, శ్రీహరి, జోషి, వాహిద్, బ్రహ్మయ్య, విష్ణు, జనసేన కార్యకర్తలు, వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెడుగుడు విజేత కోవూరు జట్టు



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరులోని చర్చి రోడ్డు ప్రాంతంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శ్యామ్ బాబు మెమోరియల్ జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు సోమవారం తెల్లవారుజామున ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కోవూరుకు చెందిన తువ్వర పుల్లయ్య మెమోరియల్ జట్టు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి టి. లవకుమార్ మాట్లాడుతూ గెలుపు , ఓటమిలను ప్రతి క్రీడాకారుడు సమానంగా తీసుకోవాలన్నారు. దీంతో పాటు ప్రతి క్రీడాకారునికి క్రీడాస్ఫూర్తి తప్పనిసరి అన్నారు. ఇటువంటి పోటీలు నిర్వహించడం వలన అనేకమంది క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ రెండు రోజుల పాటు ఈ పోటీలను సక్రమంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ రాజేష్, నిర్వాహకులు సన్ని, గిరి, నాని, తదితరులు .ఉన్నారు.

**విజేతలు వీరే..** ప్రథమ బహుమతి కోవూరు జట్టు కైవసం చేసుకోగా .. ద్వితీయ బహుమతి అల్లూరు జట్టు, తృతీయ బహుమతి ఉలవపాటి శ్యామ్ బాబు మెమోరియల్ జట్టు, నాల్గవ బహుమతి విడవలూరు జట్టు, ఐదవ బహుమతి రామతీర్థం జట్టు కైవసం చేసుకున్నాయి.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన కార్యక్రమం

**నెల్లూరు,మే8 ప్రభాతవార్త-విద్య** తమ గ్రంధాలయంలో నేటినుండి జూన్‌నెల 16వతేదీ వరకు వేసవి విజ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించనునా న్నమని రంగనాయకులపేటలోని గ్రంధాలయ అధికారిణి అరుణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గ్రంధాలయంలో విజ్ఞాన శిబిరాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థులు భవిష్యత్ లోఉత్తమంగా తయారు అయ్యేందుకు పుస్తక పఠనం తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాల్లో కథల పుస్తకాలు, నీతి పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు , విజ్ఞాన, వినోద పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని విద్యార్థులు చదివి అభివృద్ధి చెందాలని కోరారు. అలాగే విద్యార్థులతోపాటూ గృహిణులు, మహిళలు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంధాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం తగదు

**నెల్లూరు మే 8, ప్రభాతవార్త-వైద్యం** విధుల్లో అలసత్వం వహించకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య అధ్యక్షతన నెల్లూరు డివిజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ముఖ ఆధారిత హాజరును నూరు శాతం తప్పనిసరిగా వేయాలని ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టరు విధానం జిల్లావ్యాప్తంగా పటిష్ట అమలుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గర్భవతులను వీలైనంత త్వరగా రిజిస్టరు చేసి సకాలంలో వైద్య పరీక్షలు చేసి, రక్తహీనత నివారణ చర్యలను చేపట్టాలన్నారు. వైద్యాధికారులు వైద్యసేవలను అంకితభావంతో రోగులకు సేవలందించాలన్నారు. అసంక్రమణ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా నివారణ చర్యలను చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్ దయాకర్ ప్రోగ్రామ్ అధికారి, డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ సతీష్‌చంద్ర, బి.శ్రీనివాసరావు, డీఈఎంఓ సహన, రమేష్, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు యువతి మృతి

**నెల్లూరు,మే8 ప్రభాతవార్త-క్రైం** నగరంలోని స్దానిక చిన్నబజారు పోలీసుస్టేషన్ పరిధిలో జయభారత్ హాస్పిటల్ సమీపంలో ఉన్నటువంటి డిపిఆర్ అపార్టుమెంట్‌లో ఐదవ అంస్తులో నివాసం ఉంటుంన్న శివాని అనే యువతి ప్రమాదవశాత్తు కింద పడటంతో మృతి చెందిందని వారి తల్లిదండ్రుల సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తునట్లు ఇన్‌స్పెక్టర్ సురేంద్ర బాబు తెలిపారు.

## పోలీసు స్పందనలో ఎస్పీ

**నెల్లూరు,మే8 ప్రభాతవార్త-క్రైం** నగరంలోని స్థానిక జిల్లా పోలీసుకార్యాయంలో సోమవారం జరిగే పోలీసు స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుండి అర్జీదారులు క్యూకట్టారు. అర్జీదారులనుండి స్వయంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి వారి ఫిర్యాధులను స్వీకరించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్దులు, బదిరులు పట్ల వచ్చే సమస్యలపై సర్వతన్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయా పోలీసుస్టేషన్స్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనధికారికంగా చిట్స్ నిర్వాహకులు మాటలు విని మెసపోవద్దని, ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మైనర్‌బాలికలు, మిస్సింగ్ పిర్యాధులపై వెంటనే స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని తల్లింద్రులను వద్దకు పిల్లలను చేర్చే విధంగా కృషిచేయ్యాలని తెలిపారు. భార్యాబర్తల కేసులలో సమర్దవంతంగా కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాలు విచ్చిన్నం కాకుండా చూడాలని ఆయా సబ్‌డివిజన్ పోలీసులకు ఆదేశాలుజారీ చేశారు. ఫిర్యాదుదారులందరికి మధ్యాహ్న బోజనం సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ అడ్మిన్ ఎస్పీ హిమవతి, క్రైమ్ అడిషనల్ ఎస్పీ ప్రసాద్, ఎఆర్ డిఎస్పీ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుల అరెస్ట్

**నెల్లూరు, మే 8 ప్రభాతవార్త-క్రైం** నగరంలోని వేదాయపాలెం పోలీసుస్టేషన్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్‌లో నివాసం ఉంటున్న సైఎద్ దస్తగిరి, నిపట్ల శేకర్ ఇద్దరు నిందితులను ఫోక్సో కేసులో సోమవారం అరెస్టు చేసినట్లు దిశా పోలీసుస్టేషన్ డిఎస్పీ సురేష్‌బాబు పేర్కొన్నారు. వైఎస్ఆర్ నగర్‌లోని నివాసం ఉంటున్న మైనర్ బాలికల పట్ల నింధితులు అసభ్యంగా ప్రవర్తించారన్న ఫిరా ్యదు తమకు అందిందని, ప్రాధమిక విచారణ చేపట్టి నింధితులను అరెస్టుచేసి న్యాయస్థానం ముందు హాజరు పరచనున్నామని తెలిపారు.

## వర్షానికి కూలిన చెట్టుని ఢీకొన్న బైక్

**రాపూరు,మే08ప్రభాతవార్త**రాపూరుకు సమీపంలోని మల్లమ్మగుంట సమీపంలో వర్షానికి రోడ్డుపై పడ్డ చెట్టుని బైక్ ఢీ కోన్న ఘటనలో సోమవారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి.వెంకటగిరి నుండి కడపకు బైక్‌పై వెలుతుండగా రోడ్డుకు అడ్డంగా వున్న పడి వున్న చెట్టును బైక్ ఢీకోనడంతో బైక్‌పై వున్న ఇద్దరికి గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న రాపూరు 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకోని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా బైక్‌లో వెనుక వున్న జయమ్మ అనే మహిళకు చెయి విరిగినట్లు తెలిపారు.

## గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు

**రాపూరు,మే08ప్రభాతవార్త** గ్రంధాలయంలో ఈ నెల 8వ తేది సోమవారం నుండి జూన్ నెల 11వ తేది వరకు విద్యార్థులకు వేసవివిజ్ఞాన శిభిరాలు నిర్వహిస్తున్న రాపూరు గ్రంధాలయం అధికారిణి జె.ధనమ్మ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూవిద్యార్ధులకు వేసవి సెలవుల సందర్భంగా గ్రంధాలయాలకు వచ్చి పుస్తక పఠనం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోనివారి విజ్ఞానాన్ని పెంపోందించుకునేందుకు ఈ శిభిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రంధాలయం సహాయకుడు వెంకటేశ్వర్లుతదితరులున్నారు.

## రాపూరులో వర్షానికి కూలిన చెట్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రాపూరు,మే08ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు,మేరుపులతో భారీ వర్షం కురిసింది. ఈ వర్షం దాటికి రాపూరులోని రామలయం వద్ద ప్రభుత్వ పాఠశాలలో వున్న చెట్లు విరిగిపడిపోయింది. దీంతో మల్లమ్మగుంట సమీపంలో కూడా చెట్లు కూలి రోడ్డుపై పడిపోయింది. భారీ వర్షం కారణంగా పట్టణంలో పలుచోట్లవిద్యుత్ అంతరాయం ఏర్పాడింది. సకాలంలో స్పందించిన రాపూరు విద్యుత్ ఇన్‌చార్జ్ ఎఇ కార్తీక్ సిబ్బందితో కలసి యుద్ధ ప్రతిపాదికన విద్యుత్ సరఫరాను పునరుద్దించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

**నెల్లూరు అర్బన్, మే8, ప్రభాతవార్త** జిల్లాలో మనబడి,నాడునేడు,రెండోవిడత కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి జూన్12 నాటికి పేర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఎంపీడీవోలను, ఎంఈవోలను,ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుండి హరినారాయణన్ వీడియో కాన ఫ్రెన్స్ ద్వారా జిల్లా విద్యాశాఖాధికారులు,ఎంపీడీవోలు,ఎంఈఓలు,ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై నాడునేడు



రెండోవిడత పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాడునేడు రెండోవిడత కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రెండోవిడత పనుల పురోగతిపై క్షే త్రస్థాయిలో ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మైక్రో లెవెల్ రోజువారీగా చేపట్టాల్సి ప్రణాళికను రూపొందించుకుని, పొరపాట్లకు తావివ్వకుండా పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎం.పి.డి.ఓలు, ఎంఈవోలు, ఇంజనీరింగ్ అధికారులు పనుల పురోగతిపై రోజువారీ సమీక్షించుకోవాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవాని, సమగ్రశిక్షపిఓ ఉషారాణి,ఐటిడిఏ పీఓ మందారాణి,పచాయతీ రాజ్, అర్డబ్ల్యూఎస్, ఎస్‌ఈలు ఆశోక్‌కుమార్, రంగవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించండి

**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త** సోమవారం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్,డిఆర్ఓ వెంకటనారాయణమ్మతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుంచి వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స ్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కిందస్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలన్నారు.ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినప్పుడు విచారణ జరిగి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.స్పదనలో



వచ్చే ప్రజా సమస్యలకు అధికా ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి పరిష్కరించాలన్నారు.ఒకే సమస్య కోసం ఎక్కువ మంది గ్రూపుగా రాకుండా ఇద్దరు లేదా ముగ్గురు వచ్చి స్పందనలో అర్జీలు ఇవ్వవచ్చునన్నారు.ఒకే సామాజిక సమస్యపై ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా ఎక్కువ మంది కాకుండా కొద్దిమంత్రి మాత్రమే వచ్చి అర్జీలు ఇచ్చి అధికారులకు సహకరించి మిగిలిన అర్జీదారులకు కూడా అవకాశం కల్పించాలన్నారు.కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో వర్చువల్‌గా పాల్గొనేందుకు అధికారులందరూ హాజరుకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ,మెప్మా, హౌసింగ్ పిడిలు,కె.సాంబశివారెడ్డి,రవీంద్ర,వెంకటదాస్,డిఎంహెచ్వో పెంచలయ్య,డిపిఓ సుస్మిత,డీఈవో గంగాభవాని,సర్వే రికార్డుల ఏడి హనుమాన్‌ప్రసాద్ ,నిర్మలాదేవి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హైలెవల్ కెనాల్ పనులను ముమ్మరం చేస్తాం

**మర్రిపాడు,మే8ప్రభాతవార్త:** హైలెవల్ కెనాల నిర్మాణపనుల వలన నష్టపోయిన గ్రామస్తుల సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండలంలోని కదిరినాయుడుపల్లి లో నిర్వహించారు. అడుగడుగునా వరుణుడు ఆటంకం కలిగించినా ఎమ్మెల్యే కార్యక్రమాన్ని కొనసాగించారు. వర్షంలోను ప్రతి ఇంటికి వెళ్ళి పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి వివరించారు. గ్రామస్తుల సమస్యలను నమోదుచేసి పరిష్కరిస్తామన్నారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ 2012లో హైలెవల్ కెనాల్ నిర్మాణపనులు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించారని గతరెండు ప్రభుత్వాలు ఈ నిర్మాణ పనులను నిర్లక్ష్యం చేయడంతో ఈసచివాలయం పరిధిలోని రెండు



పంచాయతీలు తీవ్ర ఇబ్బందులు పడ్డాయన్నారు. అందువలన ఇక్కడిప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. మన ప్రభుత్వంలో రెండుసంవత్సరాలు కోవిడ్ తో అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఆర్థికంగా వెనుకబడినప్పటికీ ప్రస్తుతం ఫేస్-2పనులు మ్మురంగా సాగుతున్నాయన్నారు. ఆరునెలల వ్యవధిలో ఈ పంచాయతీల ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పలు అభివృద్ధి పనుల గురించి వచ్చిన కథనాలపై స్పందించారు. మంచి చేసేవారిపై విమర్శలు చేస్తూ కొన్ని మీడియా చానల్స్ , పత్రికలున్నాయని అందువలన పనిచేసే వారికి ఇంకా మంచి గుర్తింపు ప్రజల్లో లభిస్తుందన్నారు.

**విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే**

మర్రిపాడు మండలంలో అత్యధిక మార్కులు సాధించిన ఉప్పనూతన మహిమను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి అభినందించారు. ఆవిద్యార్థినిశాలువాలతో సత్కరించారు. కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. మహిమ ఉన్నత చదువులకు ప్రనోత్సాహక నగదు బహుమతి అందేలా కృషి చేస్తామన్నారు.ఈసందర్భంగా పలువురు చిన్నారులు ఆయన్ను కలవడంతో ఏం చదువుతున్నారు. సెలవుల్లో ఎక్కడికి వెళ్ళకుండా పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులతో సరదాగా మ్మెల్యే గడిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మస్తాన్‌ఖాన్, ఎస్ఐ విశ్వనాథ్‌రెడ్డి, మండలశాఖ అధికారులు, వైసిపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మాజీ ఎంపిపి కోనంకి శ్రీనివాసులునాయుడు, భీమవరం సొసైటీ చైర్మెన్ జె మాధవరెడ్డి, జిఎస్ కన్వీనర్ ఎస్‌మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం.లక్ష్మీరెడ్డి, పిఎన్‌పల్లి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో ఫిర్యాదులకు పరిష్కారం అందించండి

**నెల్లూరు కార్పొరేషన్,మే8,ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నిబద్ధతతో పరిష్కారాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు.కార్యాలయం లోని కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌ను నేరుగా మాట్లాడారు.వివిధ సమస్యలపై వచ్చిన 17ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోపు నాణ ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు.ఇంజనీరింగ్ విభాగం3,హౌసింగ్ ఫర్ ఆల్2,టౌన్ ప్లానింగ్3,పబ్లిక్ హెల్త్ 1,వెటర్నరీ అధికారి3 ఫిర్యాదులు కమిషనర్ స్వీకరించారు. అనంతరం ప్రజల నుంచి ఆయన నేరుగా అర్జీలను స్వీకరించారు.అందుకున్న సమస్యలకు నిర్దిష్ట



గడువులోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.సమస్యలు పునరావృత్తం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని తెలిపారు.ఫిర్యాదులపై ప్రత్యక్షంగా ఫీల్డ్ విజిట్ చేస్తానని,సమస్యలు పరిష్కరించని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏ.పి సేవా పోర్టల్‌లో ఉన్న సాంకేతిక సమస్యలను నేరుగా తనకు వివరిస్తే,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అందించేందుకు కృషి చేస్తానని కమిషనర్ వెల్లడించారు.స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు.ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకంపై ప్రజల్లో అవగాహన పెంచుతామని, ప్రభుత్వం నిషేదించిన ప్లాస్టిక్ ఉత్పత్తులు తయారీ,అమ్మకం చట్టరిత్యా నేరమని,ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.అన్ని డివిజన్లో జనావాసాల మధ్యసంచరిస్తున్న పందులు, ప్రమాదకరంగా మారిన వీధికుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. వీది దీపాలు అవసరమైన అన్ని ప్రాంతాల్లో సౌకర్యం కల్పించాలని, చెడిపోయినదీపాల స్థానంలో నూతన వీది దీపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మేనేజర్ ఇనాయతుల్లా,పిఆర్ఓ కృష్ణరావు, అన్ని విభాగాల అధికారులు, ఉగ్యోగులు పాల్గొన్నారు.

# వేడుకగా అలకలతోప్పు ఉత్సవం

**వింజమూరు,మే8ప్రభాతవార్త:** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై వేంచేసియున్న నల్లగొండ్ల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అలకలతోపు ఉత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. వేకువజామునే హయ, గజ ఉత్సవాలను వేడుకగా నిర్వహించారు. శ్రీవారిని అశ్వవాహనంపై , అమ్మవారిని గజవాహనంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు . గ్రామోత్సవం గాంధీబొమ్మసెంటర్ చేరుకున్న అనంతరం సూర సంవాదం నిర్వహించారు. అనంతరం శ్రీవారు తూర్పువైపు మెట్ట నుండి కొండపైకి, అమ్మవార్లు పడమరవైపు ఉన్న మెట్లపై నుండి కొండపైకి చేరుకోవడానికి పరుగుపరుగున వెళ్ళారు. శ్రీవారిని, అమ్మవారిని త్వరగా కొండపైకి చేర్చేందుకు భక్తులు పోటీపడ్డారు. శ్రీవారు ఈ ఏడాది కొండపైకి ముందుగా చేరుకొని విజయం సాధించడంతో మెట్టపంటలు బాగా పండుతాయని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం లక్ష్మీసంవాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా నల్లగొండ్ల తూర్పువీధివారు వ్యవహరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పారువేట కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయధర్మకర్త అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.



## రెజ్లింగ్ క్రీడాకారులకు మద్ధతుగా నిరసన




**ఆత్మకూరు,మే8(ప్రభాతవార్త:** ఢిల్లీలోని రెజ్లింగ్ మహిళా క్రీడాకారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి వారిని మనస్థాపానికి గురిచేసిన రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజేష్‌భూషణ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి వెంటనే అతనిని ఆ పదవిని నుండి తొలగించాలంటూ మహిళా క్రీడాకారులు చేస్తున్న ధర్నాకు మద్ధతుగా ఆత్మకూరు పట్టణంలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈర్యాలీ లో సిపిఎం పార్టీ, ఆవాజ్, డివైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ స్వచ్ఛందసంస్థల, ప్రజా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఊటచెరువు ఆక్రమణపై వినతిపత్రం



**అనంతసాగరం,మే8(ప్రభాతవార్త:** మండలంలోని ముత్తుకూరు గ్రామంలో ఊటచెరువును కొంతమంది ఆక్రమిస్తున్నారని సోమవారం గ్రామస్తులు కేతా వేములరెడ్డి, ముణమాల శ్రీనివాసులురెడ్డి, రాపూరు వేణుగోపాల్‌రెడ్డి, మూరంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కాకి మోషే వినతిపత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఊటచెరువును గతంలో కూడా ఆక్రమించేందుకు ప్రయత్నించారనిఅధికారులు అడ్డుకోవడంతో విరమించుకున్నారన్నారు. మళ్ళీ ఆపనిచేయడం ప్రారంభించారన్నారు. ఊటచెరువు అక్రమించుకోవడం తగదని , ఆక్రమించకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం వారు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహసిల్దార్ అన్నదాత వెంకటరమణరావ్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

## తొలగించిన సీనియర్‌మేట్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



**వింజమూరు,మే8(ప్రభాతవార్త:**వింజమూరు పంచాయతీ పరిధిలో జైభీంనగర్, అరుంధతీయవాడ, బొమ్మరాజు చెరువు గ్రామాలకు సీనియర్ మేట్‌గా పనిచేస్తున్న కాకరకాయల చంద్రశేఖర్‌ను అకారణంగా తొలగించడంపై ఆప్రాంతాల కూలీలు పెద్ద ఎత్తున మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. చంద్రశేఖర్ 2022జనవరిలో విధుల్లో చేరి తనకు కేటాయించిన పరిధిలో కూలీలతో పనులు చేయిస్తున్నాడు. కానీ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పనిచేస్తున్న ముగ్గురు సీనియర్ మేట్లను కొద్దిరోజుల క్రితం తొలగించారు. కాగావారిలో ఇద్దరిని మళ్ళీ విధుల్లోకి చేర్చుకొని చంద్రశేఖర్‌కు అన్యాయం చేయడం తగదని దళితసంఘనేత ఎం.పెద్దన్న డిమాండ్ చేశారు. ఎంతో ఉన్నతచదువులు చదివి ఉద్యోగం కోసం చిన్నపాటి ఉద్యోగంలో చేరినా రాజకీయాల నేపథ్యంలో కేవలం దళితుడనే నెపంతో తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని సీనియర్‌మేట్ అయినందున తాను పనిచేస్తున్న ప్రాంతంలో ని కూలీలు వచ్చి అధికారులను నిలదీయడం చంద్రశేఖర్ పనితీరుకు నిదర్శనమన్నారు. అధికారులు స్పందించి చంద్రశేఖర్‌ను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. అనంతరం ఎంపిడిఒ ప్రసన్నకుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాదికూలీలు పాల్గొన్నారు.

## రైలుపట్టాలపై మహిళ మృతదేహం

**మనుబోలు,మే8,ప్రభాతవార్త**ః మనుబోలు గూడురు మద్యలో చెర్లోపల్లి రైలుగేటువద్ద చెన్నై మార్గంలో 143వ కిలోమీటరువద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహంఛిద్రమై కనిపిస్తుంది.అటువైపు వెళ్ళే రైల్లోనుంచి జారిపడిందా లేక రైలు పట్టాలపై తలపెట్టి ఆత్మహత్య చేసుకుందా అనే విషయాన్ని రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.సోమవారం మద్యాహ్నం 3గంటల ప్రాంతంలో రైల్వే కీమెన్ ఈమృతదేహాన్ని చూసి రైల్వే పోలీసులకు సమాచారం అందించాడు మనుబోలు,కోదండ రామపురం బి.సి కాలనీకి చెందిన మహిళ ఎవరో మిస్ అయిన దాఖలాలు లేవని సమాచారం.రైల్వే పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

## కుమారుడు,కోడలు వృద్ధాప్యంలో తనను గెంటేశారు



**నెల్లూరుటౌన్,మే8,ప్రభాతవార్త**ః వృద్దాప్యంలో వున్న తనను పోషించాల్సిన కొడుకు, కోడలు తన ఆస్తులను బలవంతంగ తీసుకొని ఇంటినుంచి గెంటేశారని నెల్లూరు నగరం మైపాడుగేట్ శ్రీనివాసనగర్‌కు చెందిన నెట్టెం పద్మమ్మ అనే వృద్దురాలు నెల్లూరు రెవెన్యూ డివిజినల్ అధికారివద్ద సోమవారం వాపోయారు.ప్రస్తుతం తన వయస్సు 65ఏళ్ళ పైబడిందని ఏకైక జీవనాదారమైన తనపేరుమీద వున్న పదిహేడున్నర అంకణాల ఇంటిజాగ బలవంతంగ ఆక్రమించుకొని తనను గెంటివేస్తు దిక్కున్నచోట చెప్పుకోమని కొడుకు కోడలు నిర్లాక్షణ్యంగ ప్రవర్తించారని ఆవృద్దురాలు ఆర్.డి.ఒ వద్ద కన్నీటి పర్యంతమైంది.తనకొడుకు వివాహనంతరం తనకుచెందిన 32 అంకణాల స్తలం అతని పేరుమీద రిజిస్ట్రేషన్‌చేసి స్వాదీనపరచామని అన్నారు.శ్రీనివాసనగర్ మైన్‌రోడ్‌లోని సర్వేనంబర్ 311బార్ 1లో తనకు కలిగివున్న 17.5 అంకణంల ఇంటిస్థలాన్ని ఇటీవల తన కొడుకు కోడలు ఆక్రమణ చేశారని వాపోయారు.వృద్దాప్యంలో తనను పోషించాల్సిన వీరు ప్రస్తుతం తనకు ప్రాణహాని తలపెట్టి వున్నారని వారి బారినుంచి తనకు ప్రాణరక్షణ కల్పించాలని తనకు జీవనాదారమైన తనపేరుపై వున్న ఇంటి స్థలాన్ని తనకు ఇప్పించి ఆదుకోవలసిందిగ ఆవృద్దురాలు ఆర్.డి.ఒ రెవెన్యూ ఉన్నతాదికారులకు విజ్ఞప్తిచేశారు.

## ఉచితవైద్య సేవలు అందించడమే ధ్యేయం

**వరికుంటపాడు,వే8,ప్రభాతవార్త**ః సామాన్య ప్రజలు వైద్యంకోసం ఎలాంటి అవస్తలు పడకుండ కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఆద్వర్యంలో ఉచిత వైద్య సేవలంది ంచడమేలక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని దర్మవరం గ్రామంలో సంజీవిని ఆరోగ్యర థంద్వార 110మంది గ్రామస్తులకు వివిద రాకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. 78మంది కంటి చూపుకు సంబందించి సమస్యలను ఎదుర్కొంటుండగ వారిక కాకర్ల ట్రస్ట్ చికిత్సను ఆందించారు.అలాగేఉచిత మందులను పంపిణిచేశారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు సందిరెడ్డి మాలకొండయ్య,ముజ్జే లక్ష్మీనారాయణ,కాలె శ్రీను, ముజ్జే మాలకొండయ్య,ముజ్జే నరసింహులు,గాదం మాలకొండయ్య,వంటేరు నాగేశ్వరరావు, తిరుపతయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పంగిలి సర్వే నెం.1లో భూముల క్రయ,విక్రయాలు నిషేధం



**రాపూరు,మే08(ప్రభాతవార్త:** రాపూరు మండలంలోని పంగిలి గ్రామ సర్వే నెం.1లో వున్న భూములు క్రయ,విక్రయాలు చెల్లవని రాపూరు తహశిల్దార్ వై.సుభాషిణి తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాధ్‌ఆదేశాల మేరకు పంగలి గ్రామ సర్వే నెం.1లోని భూములలో అమ్మకాలు,కోనుగోలు చెల్లవన్నారు. ఈ సర్వే నెంబర్‌లోమొత్తం 4,309 ఎకరాల 14 సెంట్లు వుండగా అందులో 2503 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌కు అప్పగించడం జరిగిందన్నారు. మిగిలన 1806.14 ఎకరాల భూమి అటవీ ఫోరంబోకు భూమి అన్నారు. వీటిలో ఎవ్వరు కూడా ప్రవేశించ రాదు అని తెలిపారు. దీంతో పాటు ఈ భూములకు గతంలో ఎటువంటి పట్టాదారు పాసుపుస్తకాలు వున్నప్పటికి అవి చెల్లవని ఆమె తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ భూములను కోనుగోలు చేయరాదని తెలిపారు.

## గిలకపాడు సచివాలయంలో రెండు రోజులు నేదురుమల్లి పర్యటన

**రాపూరు,మే08(ప్రభాతవార్త:** రాపూరు మండలంలోని గిలకపాడు సచివాలయం పరిధిలో రెండు రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నిర్వహిస్తున్నట్లు సోమవారం రాపూరు ఏయంసీ మాజీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 10వ తేది బుదవారం మద్యాహ్నం 3 గంటలకు గిలకపాడు సచివాలయం పరిధిలోని నాయినపల్లి,చుట్టుపాళెం,మునగాల వెంకటాపురం గ్రామాలలో,11వ తేది గురువారం సాయంత్రం 3 గంటలకు గండూరుపల్లి,గిలకపాడు గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి రాంకుమార్ రెడ్డితో పాటు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్ధానిక సంస్థల యంఎల్‌సీ మేరిగ మురళీధర్, వైసిపి నాయకులు పాపకన్ను దయాకర్ రెడ్డి, మండలంలోని వైసిపి ముఖ్య నాయకులు హజరైతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గోని జయప్రదం చేయలని కోరారు.

## శానంపూడి మాల్యాద్రి మృతిపై విచారణ జరపాలి



**బుచ్చి మే 8 ప్రభాతవార్త:** బుచ్చి రెడ్డిపాళెంలో అనుమానాస్పదంగా మృతి చెందిన శానంపూడి మాల్యా( దిమృతిపై విచారణ జరపాలని ఆల్ ఇండియా ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీ వెల్ఫేర్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహులు ఎస్ఐ వీరప్రతాప్‌కు వినతి పత్రం అందజేశారు. శానంపూడి మాల్యాద్రి మృతిలో పలు అనుమానాలు ఉన్నాయని మాల్యాద్రి తల్లిదండ్రులు తమ ఆర్గనైజేషన్ వద్ద వాపోయారని గంటా నరసింహులు తెలిపారు. అనంతసాగరం మండలం బొమ్మవరం గ్రామానికి చెందిన శానంపూడి మాలా ్య ద్రి తల్లి రమణమ్మ విచారణ జరపాలని అభ్యర్ధి స్తున్నారని ఆయన తెలిపారు.పోలీస్ అధికారులు పూర్తి స్ధాయిలో విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకొని రావాలని ఆయన కోరారు.

## కావలి విఎస్‌యు విద్యార్థులకు బహుమతులు ప్రదానం




**కావలి రూరల్, మే 8 ప్రభాతవార్త:** నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్శిటీలో స్పోర్ట్స్ మెరిట్ సర్టిఫికేట్స్, స్పోర్ట్స్ మెరిట్స్ స్కాలర్‌షిప్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి విక్రమ సింహపురి యూనివర్శిటీ విద్యార్థిని, విద్యార్థులు ఐదు మందికి 3 వేల రూపాయలు నగదు బహుమతి, ఉమెన్ ఇన్స్టిట్యూషనల్ ఛాంపియన్ షిప్ 25 వేల రూపాయల నగదు బహుమతిని విక్రమ సింహపురి యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ జి.యం.సుందరవల్లి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రారెడ్డి, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ సునీతల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చేవూరి మణికంఠ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలిగిరి మండల తాసిల్దారుగా శ్రీరామక్రిష్ణ



**కలిగిరి ,మే08, ప్రభాతవార్త;** కలిగిరి మండల తాసిల్దారుగా డి. శ్రీరామక్రిష్ణ సోమవారం పదవీ బ్యాతలు చేపట్టారు.అల్లూరు మండల తాసిల్దారుగా ఉన్న శ్రీరామ క్రిష్ణ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సురేష్ అనే తాసిల్దారు గత మూడు మాసాలక్రితం వలవులో వెళ్లగా ఆయన ముత్తుకూరుకు బదిలీ చేశారు. మండలంలోని అన్నిశాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేస్తానన్నారు. మండలంలో ఉన్న సమస్యల్ని తెలుసుకొని సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకరంగా తీసుకున్న చుక్కలభూముల సమస్యలకు తకవరలో పరిష్కారం దొరకనుందన్నారు. ఈకార్యక్రమంలో డిటి రాజు తదితరు అదికారులు శిబ్బంది పాల్గొన్నారు.

## భారతి పొదుపు గ్రూప్ సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త** : అనంతసాగరం గ్రామం భారతి అనే గ్రూప్ సభ్యులు సోమవారం కలెక్టరేట్లోని స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశ్వారు. అనంతసాగరం గ్రామంలో వివోఏగా పనిచేస్తున్న ఎస్‌కె హసీనా పొదుపు గ్రూప్ సభ్యులకు తెలియజేయకుండా లోన్లు తీసుకుని పొదుపు గ్రూపు సభ్యులను మోసం చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు.గ్రూప్ సభ్యుల నుండి పొదుపు గ్రూపులకు సంబంధించి తీర్మానాలు రాయాలని పొదుపు గ్రూపు సభ్యులతో సంతకాలు తీసుకుందని గ్రూపు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం ఏపీఎం,వెలుగు ఏసీ గృష్టికి తీసుకెళ్లామని కానీ వాళ్ల దగ్గర నుంచి ఎలాంటి స్పందన లేదని వాపోయారు.ఏపీఎం అమెపై చర్యలు తీసుకోవాలని మాలాగేఆమె వివోఏగా పని చేస్తున్న అనేక పొదుపుగ్రూపుల నుండి లక్షల రూపాయలు సభ్యులకు తెలియకుండా తీసుకుందని తెలిపారు.కావున గ్రూపు నుండి తీసుకున్న 7,50,000రూపాయలను ఆమె చేత కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని మాకు బ్యాంకు నుండి పొదుపు లోను మంజూరు చేయించాలని కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో భారతి గ్రూపు సభ్యులు తదితరులు ఉన్నారు.

## జగనన్న పాలనలో కావలి నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు

**కావలి, మే 8 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 12వ తేది కావలికి వచ్చి చుక్కల భూముల సమస్యల్ని, 300 ఎకరాల డీఫారెస్ట్ చేస్తారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. జగనన్న పాలనలో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వస్తున్నారంటే సంతోషంగా ఆహ్వానించాలే తప్ప పనిగట్టుకొని తప్పుడు ప్రచారాలు, రాతలు రాయడం ఎంతవరకు సమంజసమన్నారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌లో గత కొన్నేళ్లుగా చుక్కల భూముల సమస్యతో తల్లడిల్లిపోతున్నారన్నారు. దానికి సంబంధించి రికార్డులు కూడా లేవన్నారు.కష్టపడి డాక్యుమెంట్లు తెప్పించామన్నారు. అంతేకాకుండా 300 ఎకరాల ఫారెస్ట్ స్థలాన్ని డీఫారెస్ట్ జగనన్న చేస్తారన్నారు. ఇది కావలి నియోజకవర్గానికి ఎంతో మంచిపని కాదా అని ఆయన ప్రశ్నించారు. జగనన్న రాక సందర్భంగా తుమ్మలపెంట రోడ్డులో బంకులు తీస్తున్నారని పచ్చ మీడియా పనిగట్టుకొని ప్రచారం చేయడంతో ఆ ప్రాంతం వాసులు ఆ మీడియాపై దుమ్మెత్తిపోస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు దొంగ మాయమాటలకు ప్రజలు నమ్మరన్నారు. టిడిపి నాయకులు శిలాఫలకాలకే పరిమితమయ్యారని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. రామాయపట్నం పోర్టు పనులు జరుగుతున్నాయన్నారు.జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తయ్యాయన్నారు.కావలి ట్రంకురోడ్డు ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. వృద్ధులు జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులందరికి అందజేస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన పీపుల్స్ సర్వేలో కావలిలో మళ్లీ వైసిపి బావుటా ఎగురుతుందన్నారు.

**జగనన్న రాకకు అన్ని ఏర్పాట్లు సిద్ధం....** జగనన్న రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని కావలి ఎమ్మెల్యే తెలిపారు. జగనన్న సభకు 70 వేల మంది జనం వస్తారన్న అంచనాలు వున్నాయన్నారు. సభ విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఇన్ని పథకాలు అందజేసిన జగనన్నను చూడాలన్న తపనతో వస్తున్న ప్రజానీకానికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. వేలాదిగా ప్రజలు వచ్చి జగనన్నకు స్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి,పట్టణ, నియోజకవర్గంలోని ముఖ్య వైసిపి నేతలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త:** అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని బిజెపి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.గత మూడు నెలల్లో వర్షాలకు,వడగళ్ల వానకు పంటలు దెబ్బతినడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలతో పాటు అనేక జిల్లాల్లో దాన్యం తడిచిపోవడం జరిగింది.ధాన్యం తడిచిన రైతులు నష్టానికి విక్రయించుకుంటున్నారు.రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్యవసాయరంగం పట్ల అవగాహన లేనిదాని వల్ల రైతాంగం నష్టపోతుందని సురేష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో అకాల వర్షాలకు శనగలు,మామిడి,పసుపు,ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి.వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రికి జీవో నెంబర్1 పట్ల ఉన్న శ్రద్ధ రైతాంగంపై లేదని ఎద్దేవా చేశారు.కిసాన్ మోర్చా అధ్యక్షులు కాలం బుజ్జిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో 11వేల హెక్టార్లమామిడితోటలు దెబ్బతిన్నాయి.ఉలవపాడు మండలంలో 300హెక్టార్లు దెబ్బతింది.ఇంతవరకు నష్టంపై అధికారులుప్రాథమిక అంచనాలు తయారు చేయకపోవడం దురదృష్టకరమన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి, సురేంద్రరెడ్డి, కన్వీనర్ మిడతల రమేష్,మండల ఈశ్వరయ్య,శ్రీనివాసులు,రాజేశ్వరమ్మ,కాసశ్రీనివాసులు,అయినకోట అనిత వినయ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతిపత్రం



**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌ని కలిసి స్పందన కార్యక్రమంలో కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియా ఉల్ హక్ జన్నతుల్ బఖీ ఖబ్రస్తాన్ కమిటీ పెద్దలతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.పడారు పల్లి నందు ప్రభుత్వం మంజూరు చేసిన స్మశానానికి హద్దులు వేసి చూపించవలసిందిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో భాగమైన మున్సిపల్‌కార్పొరేషన్ డివిజన్లు 20,21,22,23,24,25లో ముస్లిం మైనారిటీ ప్రజలకు స్మశానానికి భూమి కోసం ప్రభుత్వా నికి 2010లో కోరగా అప్పుడు ప్రభుత్వం పడారుపల్లిలో సర్వేనెంబర్1లో రెండు ఎకరాలు మంజూరు చేసింది.వాటిని సర్వే చేయించి మనకు పత్రాలు ఇవ్వడం జరిగింది.అది చెరువు అని కొంతమంది దాన్ని అడ్డుకున్నారు.ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన స్మశాన భూమికి దగ్గరలోనే హిందువుల స్మశానం కూడా ఉంది.కావున దయచేసిహద్దులు వేసి అప్పగిస్తే మా సొంత ఖర్చులతో ఈ స్మశాన భూమిని ముస్లిం మైనారిటీలకు ఉపయోగించుకుంటాము. ఈ కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ అజీజ్, హాజీసందానీ, జిలానీ ,ఇంతియాజ్, హాజీ మొహ్మద్ హనీఫ్,అబ్దుల్ గఫూర్,అబ్దుల్ రెహ్మాన్,అఫ్జల్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రజకసంఘాల ఆధ్వర్యంలో దద్దరిల్లిన కలెక్టరేట్




**నెల్లూరు అర్బన్,మే8,ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా రజకసంఘం జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు.సోమవారం స్పందన కార్యక్రమం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతుందన్న నేపథ్యంలో రజక సంఘ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్‌హరినారాయణన్‌కు వినతిపత్రం అందిజేశారు. ముత్తుకూరు మండలం ఈపూరు బిట్1లో సర్వేనెంబర్ 605లో గల చెన్నకేశవస్వామి భూమిలో అక్రమంగా మంత్రి కాకానిగోవర్ధన్‌రెడ్డి సహకారంతో వేల్పుల సాయిభార్గవ్ స్వామివారి భూమిలో మద్యం దుకాణం నిర్మించి ఎక్సైజ్ శాఖవారికి అద్దెకు ఇచ్చారన్నారు. నెలటూరు పంచాయతీలో ఇటీవల మంత్రిని మత్స్యకార మహిళ నిలదీసిన క్లిపింగ్ సోషల్ మీడియాలో రావడం వెనుక నేలటూరి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారని అపోహతో ఆయనపై మంత్రి కక్షసాధించారని అధికార మత్తులో మంత్రి చేస్తున్న దుర్మార్గాలపై విచారణ జరిపి నిజా నిజాలు తీసుకురావాలని రజక సంఘాలు జేఏసి కోరుతుందని లేని పక్షాన ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా రజక సంఘాల దృష్టికి తీసుకెళ్లి ఆందోళన చేస్తామని తెలియజేశారు. అన్యాయంగా అరెస్టు చేసిన నేలటూరు శ్రీనివాసులను బేషరతుగా విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు.

## విద్యార్థినీ విద్యార్థులకు సమ్మర్ క్యాంప్




**ఉలవపాడు,మే8,ప్రభాతవార్త:** ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర గ్రంధాలయ శాఖ సంచాలకుల ఉత్తర్వులు,శ్రీయుత చైర్‌పర్సన్ ప్రకాశంజిల్లా గ్రంధాలయ సంస్థవారి నోటు ఉత్తర్వుల ప్రకారం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంధాలయ భవన దాత సుచరితరెడ్డి,ఒగుబోయిన విచ్చేశారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ ఎంత ధనం ఉన్నా చదువును మంచిన ఆయుధం లేదని,నేను విదేశాల్లో సైతం రాణించాలంటే దానికి కారణం చదువేనని, ఈ గ్రామంలో చదువుకునే ప్రతి వారికి నేను సహాయం పడగలనని ప్రతి వాళ్ళు మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని చిన్నారులను ఆశీర్వదించారు.

## సంగంలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం




**సంగం మే 8 ప్రభాతవార్త:** సంగం శాఖా గ్రంధాలయం నందు సోమవారం వైసిపి నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి చేతులు మీదుగా వేసవి విజ్ఞానం శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సరస్వతీమాత చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమం లైబ్రరియన్ రవీంద్రరెడ్డి నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతు విద్యార్దులు వేసవి సమయంలో తమ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో పిల్లలు,గ్రామస్తులు పాల్గోన్నారు.

## డ్రంకన్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి : ఎస్ఐ వీరప్రతాప్



**బుచ్చి మే 8 ప్రభాతవార్త** జిల్లా ఎస్పి ఆదేశానుసారం డ్రంకన్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎస్ఐ వీరప్రతాప్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో పలువాహనాలు తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకున్నారు. అలాగే ట్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారిని ఆపి వారికి క్లాప్ పీకారు. అనంతరం ఆయన మాట్లాడుతు మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరిత్యా నేరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత విచ్చలవిడిగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు.తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్రవాహనాలు,స్పోర్ట్స్ బైకులు ఇవ్వద్దని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట కానిస్టేబుల్ అనీల్,సుబ్బయ్య తదితరులున్నారు.

## నేడు పాతబిట్రగుంటలో ఉచిత వైద్య శిబిరం

**బిట్రగుంట, మే 8 ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంటలోని శ్రీ షిర్డీ శేషసాయి మందిరంలో మంగళవారం నెల్లూరు నారాయణ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య సలహా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మందిర వ్యవస్థాపక అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలిపారు. పాతబిట్రగుంటలోని శ్రీ శేష సాయి మందిరంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ శిబిరంలో సాధారణ వ్యాధి నిపుణులు, శస్త్ర చికిత్స నిపుణులు, కీళ్ళ, నరముల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు విచ్చేయనున్నారని కావున రోగులు తమ పాత వైద్య రిపోర్టులతో శిబిరానికి వస్తే పరీక్షించి అవసరమైన వారికి నారాయణ హాస్పిటల్‌లో వైద్యం అందించేందుకు ప్రత్యేక వాహన వసతి, సదుపాయాలు కూడా కల్పించబడతాయని కావున మండలంలోని రోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పదోతరగతి బాలికలను అభినందించిన మోర్ల సుప్రజ



**బుచ్చి మే 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని బెజవాడ బుజ్జమ్మ జిల్లా ప్రజాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో 2023 విద్యా సంవత్సరంలో పదోవతరగతి పరీక్షా ఫలితాలలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్ధులను మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ అభినందించారు. 583 మార్కులు సాధించి మండలంలోనే జడ్పి హైస్కూల్‌లో మొదటి ర్యాంకు సాధించిన ఎస్‌కె రిహాన్‌కి అభినందనలు తెలిపారు. అలాగే 582 మార్కులతో ఎస్‌విఎన్‌సాయి రెండోస్దానంలో నిలిచిందని అన్నారు. 583, 582,573,563 ఇలా 5 వందల పైన మార్కులు సాధించిన 12 మంది విద్యార్ధులను అభినందించారు. విద్యార్ధులు మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేసిన హెడ్‌మాష్టర్‌కి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడిఒ నరసింహరావు,ఎంఇఒ దిలీప్‌కుమార్ ,18 వవార్డు కౌన్సిలర్ మోర్ల జయంతి, పదవ వార్డు కౌన్సిలర్ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గోనా న్నరు.

## విద్యార్ధులు జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలి



**కావలి రూరల్, మే 8 ప్రభాతవార్త** విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంపొందించు కో వాలని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని కావలి శాఖ గ్రంధాలయంలో సోమవారం వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పౌర గ్రంథాలయ శాఖ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారుల ఆదేశాల మేరకు 2వ తేది నుండి 11వ తేది వరకు విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ అవకాశాన్ని పట్టణంలోని విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో కథలు చెప్పడం, కథలు చదివించడం, డ్రాయింగ్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ సిబ్బంది సుధాకర్ తెలిపారు. స్థానిక సచివాలయ సిబ్బంది పి.దివ్య, కె.మనోజ్, తేజ, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్డులకు అభినందన



**బుచ్చి మే 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో చదివిన పూర్వ విద్యార్డులు 8 వ తరగతిలో ఎంఎంటిఎస్ స్కాలర్‌షిప్ 12000 కేంద్రం ప్రభుత్వం,9,10,జూనియర్ ఇంటర్,సీనియర్ ఇంటర్ వారికి ప్రతి సంవత్సరం అందజేస్తుంది. పరీక్షలలో మండల స్దాయిలో ప్రదమ స్దాయిలో వచ్చిన ఓవేటి సజ్జశ్రీ,సాంబ్రాల నిహారికను వేసివి విజ్ఞానం,వినోదం కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ సన్మానించారు.ఈ సందర్బంగా విద్యార్డులు మాట్లాడుతు బేబి క్లాస్ నుండి 5 వ తరగతి వరకు మేము శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో ప్రాధమిక విద్యను,ఎనిమిది సంవత్సరాలు అభ్యసించడం జరిగిందని వారు సంతోషంతో తెలిపారు. ఉపాధ్యాయులు సురేఖ, ఆమని,దుర్గాదేవి, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## చెరువు వేలం పాట



**అల్లూరు, మే 8 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం వేలం పాటలను కమిషనర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మోపూరు చెరువు వేలం పాటను నిర్వహించగా 3 లక్షల 45వేల రూపాయలకు ఎంతోటి భాస్కర్ దక్కించుకున్నారు.రోడ్లపై చిరు వ్యాపారస్తులకు మోపూరు వద్ద వున్న చాకలిగుంటకు వేలం పాటకు ఎవరు రాకపోవడంతో వాయిదా వేశారు.

## ప్రవేటు వాహనాల అడ్డు తొలగించండి



**ఉదయగిరి మే 8 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని తహసిల్దారు కార్యాలయం ఆవర ణంలో ప్రవేటు వ్యక్తులు కార్లను ,ద్విచక్రవాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేయడం వల్ల అధికారులు తమ వాహనాలలో అత్యవసరంగా బయటకు వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుం దని సంబంధితకార్యా లయాలలు అధికారులు వాపోయారు.ఆయా పనుల మీద అక్కడికి వచ్చే ప్రజలే కాకుండా ఎక్కువగా ప్రవేటు వ్యక్తులుఆఆవరణంలో వాహనాలను రోజుల తరబడి పార్కింగ్‌కి ఉపయోగించుకుంటున్నారని దాని వలన ప్రజలకు కూడా చాలా ఇబ్బంది కరంగా ఉంటుందని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తహసిల్దారు ఆవరణంలో గల ప్రవేటు వ్యక్తుల వాహనాలను అక్కడ నుండి తొలగించి ప్రజలకు వెసులుబాటు కల్పించాలని వారు ఈ సందర్బంగా కోరారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు



**అల్లూరు, మే 8 ప్రభాతవార్త** దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ నందు సోమవారం 6వ తరగతి పరీక్ష ప్రవేశ ఫలితాలను ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించారు. సుమారు 340 మందికి ప్రవేశ పరీక్ష నిర్వహించగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో చదివే 60 మంది ప్రతిభ చూపడంతో సీట్లు కేటాయించారు. అన్ని అర్హతలు పరిశీలించి విద్యార్థుల పేర్లు ప్రకటించడం జరిగిందని అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దేవిరెడ్డి శారద ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసైనికులతో ముఖాముఖి



**అల్లూరు, మే 8 ప్రభాతవార్త** అల్లూరు మండలంలోని ఇస్కపల్లిపాళెంలో జనసైనికులతో ముఖాముఖి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ పాల్గొన్నారు. ఇస్కపల్లిపాళెంలో కొండూరు నాగేంద్ర ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు మత్స్యకార సోదరులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. అళహరి సుధాకర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కార్తీక్‌శర్మ, ఉపాధ్యక్షులు బెజవాడ రవి, చేవూరు సుబ్రమణ్యం, ఇస్కపల్లికి చెందిన కొండూరు మధు, యోగేంద్ర, బాలాజీ, వరుణ్, శ్రీరామ్, నాగరాజు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అన్నదానం

**నెల్లూరు మే 8, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో క్యాన్సర్ ఆసుపత్రిలో సోమవారం వందమంది రోగులకు అన్నదానం చేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ ఆదేశాల మేరకు ఉదయం 8గంటలకు, నగరంలోని విఆర్సీ కూడలి నుండి మద్రాసు బస్టాండు వద్ద ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జానీ హెన్రీ డ్యునాంట్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పొదలకూరు రోడ్డులో ఉన్న క్యాన్సర్ ఆసుపత్రిలోని రోగులకు, వారి కుటుంబసభ్యులకు సుమారు నూరు మందికి అన్నదానం చేశారు. 500మందికి మజ్జిగ ప్యాకెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి సురేష్‌కుమార్‌జైన్, మేనేజింగ్ కమిటీ సభ్యుడు దాసరి.రాజేంద్రప్రసాద్, యడవల్లి.సురేష్, గుణపాటి.ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్లు ఎంవి.సుబ్బారెడ్డి, టి.భాస్కర్‌రెడ్డి, షేక్.పర్వీన్, టి.సురేఖ, ఏవి.రమణయ్య, రెడ్‌క్రాస్ నెల్లూరు జిల్లా కార్యదర్శి పి.మస్తానయ్య, క్యాన్సర్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.నాగేశ్వరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మి, డాక్టర్ గీత ఉషశ్రీ, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ హరితరాణి, జనరల్ మేనేజర్ ఎండీ.జుబేర్, కన్యాకుమారి, పిఎంపి అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.వేణుగోపాల్‌రావు, జీవితకాల సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకర్ల చారిటబుల్‌ట్రస్టు ఆర్దిక సహాయం



**ఉదయగిరి మే 8 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో చికిత్స పొందుతన్న క్షయవ్యాధి గ్రస్తులకు ఒక నెలకు సరిపడా సరుకులు మరియు పండ్లు అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శివకల్పనారెడ్డి పాల్గొని కాకర్ల చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలను కొనియాడారు.ఉదయగిరి మండలంలోని సున్నం వారి చింతల గ్రామంలో పిడుగు పాటుకు గురై మరణించినటువంటి లక్ష్మి కుమారి కుటుంబాన్ని కాకర్త చారిటబుల్ ట్రస్టు అధినేత కాకర్ల సురేష్ పరామర్శించి కుటుంబసభ్యులైన చల్లకొలుసు కొండలరావుకి పది వేల రూపాయాల సహాయం అందించా రు. ఈకార్యక్రమంలో కాకర్ల సురేష్ వెంట టిడిపి కార్యకర్తలు మల్లిరెడ్డిరాజశేకర్, టి వెంగలరావు,సిహెచ్ .కొండలరావు, ఇవి సుధాకర్. గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## అతాచారయత్నం కేసులో నిందితులు అరెస్టు



**ఉదయగిరి మే 8 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం సర్కిల్ ఇనస్పెక్టర్ కార్యాలయంలో సిఐ గిరిబాబు సోమవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఇటీవల జరిగిన వివాహిత అత్యాచారయత్నం నిందితులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉదయగిరి మండలం దాసరిపల్లికి చెందిన ఒ వివాహిత మే 4 వ తేది నెల్లూరు నందు ఒ ప్రవేటు హాస్పటల్‌లో చికిత్స తీసుకొని మూడు రోజుల తరువాత ఉదయగిరి పట్టణానికి రాత్రి పది గంటలకు చేరుకుంది.ఆ సమయంలో తన గ్రామానికి వెళ్ళడానికి ఎలాంటి రవాణా సౌకర్యం లేకపోవడంతో బస్టాండ్ సెంటర్‌లో ఉన్న సయ్యద్ రహీం,షేక్ తాన్‌షా, ఆటో డ్రైవర్లు బాడుగకు ఆటో కావాలా అని అడిగి ఆమెను ఆటోలో ఎక్కించుకొని మార్గ మద్యంలో అడివి ప్రాంతంలోకి ఆటోను తీసుకొని వెళ్లి ఆమెపై అత్యాచార్యానికి పాలుపడగా ఆమె పెద్దగా కేకులు వేస్తు రోడ్డుపైకి పరిగెత్తింది.ఆమెను అక్కడే వదిలివేసిన నిందితులు ఆటోతో సహా అక్కడ నుండి పరారు అయ్యారు.ఈఘటనపై ఉదయగిరి పోలీస్‌స్టేషన్‌లో ఆమె చేసిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపిని ఎస్ఐ ఎన్ .ప్రభాకర్‌బృందం ఆదివారం నాడు ఉదయగిరి నుండి గండిపాళెం వెళ్లే దారిలో నిందితులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి సోమవారం నాడు కోర్టులో హాజరుపరస్తున్నట్లు సి.ఐ వి గిరిబాబాబు తెలిపారు.

## పదోతరగతిలో గ్లోబల్ స్కూల్ విద్యార్దుల ప్రతిభ




**బుచ్చి మే 8 ప్రభాతవార్త** పదోతరగతి ఫలితాలలో గ్లోబల్‌స్కూల్ విద్యార్దులు అద్బుత ఫలితాలు సాధించగా కరస్పాండెంట్ షేక్.మగ్దూమ్ విద్యార్దులను అభినందించారు. షేక్. తహసీన్ (581), టి లావణ్య (577), ఎ .తనుశ్రీ చరిత (572), మార్కులు తెచ్చుకున్నారని ఆమె తెలిపారు. మరో పది మంది విద్యార్దులు 5 వందలకు పైగా సాధించడం జరిగిందని, 11 మంది విద్యార్దులు 4 వందల మార్కులు సాధించి నట్లు ఆమె పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం కార్పోరేట్ రంగంలో తమ పాఠశాల విద్యార్దులు అద్భుతమైన ఫలితాలు సాధించారని ఆమె తెలిపారు.

## మరింత విస్తృతంగా రక్తదానాలు



జలదంకి,మే8,ప్రభాతవార్తఃప్రాణదానంతో సమానమైన రక్తదాన కార్యక్రమాలను జలదంకి మండలంలో మరింత విస్తృతంగా చేపట్టేందుకు కృషిచేస్తామని మండల రెడ్‌క్రాస్ అధ్యక్షుడు వడ్డే శ్రీనాద్‌రెడ్డి పేర్కొ న్నారు.ఇంటర్‌నేషనల్ కమిటిఆఫ్ రెడ్‌క్రాస్ వ్యవస్తాపకుడు హెన్రీడ్యూనాంట్ జన్మదినాన్ని సోమవరాం జలదంకిలో ఘనంగ నిర్వహించారు.ఈసందర్బంగ హెన్రీడ్యూనాంట్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం శ్రీనాద్‌రెడ్డి మాట్లాడుతు రక్తదానాంగూర్చి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ప్రతి గ్రామంలో దానకార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి వాకా హజరత్‌రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు వాకా మహదేవరెడ్డి,అతికపల్లి విభిత్‌కుమార్,ఏగూరి రఘు,గణాది మహేష్,మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిభిరాలను సద్వినియోగం చేసుకోండి



**జలదంకి,మే8,ప్రభాతవార్తః**వేసవి విజ్ఞాన శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని జలదంకి గ్రందాలయాదికారిణి ఎం.విజయలక్ష్మి తెలిపారు.స్తానిక సర్రాజు వెంకట సుబ్రహ్మణ్యం స్మారకశాఖ గ్రందాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిభిరం నిర్వహించారు.నేటినుంచి జూన్ 11వతేది వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.వేసవి సెలవులను దుర్వినియోగం చేసుకోకుండ పిల్లల తల్లి,దండ్రులు తమ చిన్నారులను గ్రందాలయాలకు పంపాలని సూసించారు.అలాగే ఉపాద్యాయులుకూడా పిల్లలను ప్రోత్సహించి అందరు పుస్తక పఠనానికి శ్రద్దకనపరచే విదంగ అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

## పుస్తక పఠనం వలన అనేక ఉపయోగాలు



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనం చేయడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. చిన్నారులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి పుస్తకాలే పట్టుకొమ్మలని సూచించారు. ఒక మంచి పుస్తకం వలన అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు. ఈ గ్రంథాలయంలో మహనీయులకు సంబంధించిన అనేక గ్రంథాలు ఉన్నాయని, వాటిని పూర్తిగా అవగాహన చేసుకుని అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. రంగారెడ్డి విద్యార్థులకు చదవడం, రాయడంపై అవగాహన కల్పించారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ ను శాలువాతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, రిటైర్డ్ ఉద్యోగులు ఆర్. సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎన్. వెంకట సుబ్బారావు, ఏ. సుబ్బారావు, తదితరులు పలు సూచనలు చేశారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## సమిష్టి కృషితో నూరుశాతం ఉత్తమ ఫలితాలు



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరులోని బృందావన్ అవెన్యూలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాద్యమ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించి తమ ప్రతిభను చా టారని న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాద్యమ పాఠశాల కరస్పాండెంట్ కిషోర్ అన్నారు. కోవూరులోని పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో మరోసారి తమ సత్తాను చాటి నూరుశాతం ఫలితాలు సాధించారన్నారు. తమ విద్యార్థిని ఎం. సంజన 576 మార్కులు సాధించి తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. వీరితో పాటు 13 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించి గత 24 సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీని తిరగ రాశారన్నారు. కేవలం తమ పాఠశాలలో విద్యాబోధనే కాకుండా విద్యార్థిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటికే తమ పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా మంచి పేరు తెచ్చారన్నారు. ఇంతటి ఉత్తీర్ణత సాధించిన మా విద్యార్థుల ఫలితాల సాధనకు తమ పాఠశాల ఉపాధ్యాయులు చేపట్టిన కృషి, విద్యార్థుల పట్టుదల తల్లిదండ్రుల సహకారం మరువలేనిదన్నారు. పాఠశాల డైరెక్టర్ వై. అనిత్ విద్యార్థులను ప్రత్యేకంగా బొకేతో అభినందించారు. ఉపాధ్యాయులు శివాజీ, జయకృష్ణ, ఖాదర్‌బాషా, వేమారెడ్డి, మౌనిక, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



కోవూరు, మే 8 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం , సహస్ర నామార్చన, నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల కృష్ణ కిషోర్‌రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. పల్లకి సేవ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## పదిరోజులపాటు వినతులు



**నెల్లూరు మే 8, ప్రభాతవార్త-వైద్యం** క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పదిరోజులపాటు ముఖ్య మంత్రి కార్యదర్శి ధనంజయరెడ్డి, జిల్లా మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డిలకు సోమ వారం నుండి పదిరోజులపాటు మొబైల్ వాట్సాప్, టెక్ట్స్ మేసేజ్, పోస్టు కార్డుల ద్వారా వినతులను పంపిస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి .శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ సాధన కోసం కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి పోరుబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తాను చేపట్టిన ఈ కార్యక్రమం ఏ పార్టీకి అనుకూలం, వ్యతిరేకం కాదని, కేవలం అభ్యున్నతికి మేలు చేసే విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గత నాలుగేళ్ళలో మూడుసార్లు నేను ముఖ్యమంత్రి జగన్‌ని కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.6కోట్లు నిధులను మంజూరు చేయాలని, మూడుసార్లు సంతకాలు చేసినా ఆ సంతకానికి విలువ లేకుండా పోవడమే కాకుండా నిధులు విడుదలకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలో ఉన్న జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రూరల్ పరిధి గాంధీనగర్‌లో ఉన్న క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కోసం 150 అంకణాలు స్థలాన్ని కూడా కేటాయించడం జరిగిందన్నారు. వేలాదిమంది క్రిస్టియన్ల కోసం ఈ ప్రభుత్వం ఆరుకోట్లు రూపాయలు నిధులను ఇవ్వలేదాని శ్రీధర్‌రెడ్డి ప్రశ్నించారు. పదిరోజులు సీఎం కార్యాలయానికి 10లకుపైగా వినతులు పంపిస్తామని, అయినా నిధులను చేయకుండా జాప్యం చేస్తే , కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన స్థలంలో ఈనెల 22న ఉదయం 10గంటలకు నిరసన కార్యక్రమాన్ని క్రిస్టియన్ల సోదరులతో కలిసి పోరాటం చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ పోరాటానికి నగర, రూరల్ నియోజకవర్గాలలో ఉన్న ప్రతి చర్చి నుండి ఒక ఇటుకను తీసుకొచ్చి నిరసన తెలియచేయనున్నామన్నారు. ఆ తారీఖులోపు ప్రభుత్వ మంత్రులు, ఇన్‌ఛార్జులు కాని కమ్యూనిటీ హాల్ కోసం రెండు, మూడు నెలల్లో నిధులు విడుదల చేస్తామని బహిరంగ ప్రకటన చేస్తే నిరసన కార్యక్రమాన్ని విరమించుకుంటామని ఆయన వెల్లడించారు. ఈ వినతుల కార్యక్రమంలో క్రిస్టియన్లు పెద్దఎత్తున రూరల్ ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని శ్రీధర్‌రెడ్డికి తమ మద్ధతును తెలిపారు.

## గోల్డ్‌మెడల్ అందుకున్న ఎమ్మెల్సీ పర్వతరెడ్డి.చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు మే 8, ప్రభాతవార్త-వైద్యం** వరల్డ్ రెడ్‌క్రాస్ డేని పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు అబ్దుల్‌నజీర్ 2022-23 ఏడాదికి సంబంధించి ఈ జిల్లాకు సంబంధించి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు శాఖలో అత్యుత్తమ సేవలను అందించిన ఎమ్మెల్సీ, కృష్ణచైతన్య విద్యాసంస్థల అధినేత, ఇండియన్ రెడ్‌క్రాస్ నెల్లూరు శాఖ చైర్మన్ పర్వతరెడ్డి.చంద్రశేఖర్‌రెడ్డి గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్‌మె డల్‌ను అందుకున్నారు. 26జిల్లాలకు సంబం ధించి చంద్రశేఖర్‌రెడ్డితోపాటు మరో 10 మందికి గవర్నర్ గోల్డ్‌మెడల్స్‌ను అందచేశారు. అందులో ఐఏఎస్ అధికారులు కూడా ఉండడం విశేషం. నెల్లూరు జిల్లా నుండి అనేక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడంతోపాటు వ్యక్తిగతంగా రూ.25లక్షలను నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్‌కు విరాళాన్ని పర్వతరెడ్డి అందచేయడంతో గోల్డ్‌మెడల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ నెల్లూరు రెడ్‌క్రాస్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అలాగే రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఏకే.ఫరీదాలు రాష్ట్రంలో ఉన్న రెడ్‌క్రాస్‌లను గురించే కాక, చంద్రశేఖర్‌రెడ్డి చైర్మన్‌గా నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, రెడ్‌క్రాస్ ఎంతో అభివృద్ధిలోకి రావడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని ప్రత్యేకంగా ఆయన గవర్నర్‌కు వివరించడం జరిగింది. భారతదేశంలోనే నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ అత్యధిక సేవలు నిర్వహించడం అభినందనీయమని గవర్నర్ తెలిపారు. భవిష్యత్తులో రెడ్‌క్రాస్ మరింత ఉన్నతస్థితిలో సేవలందించాలని గవర్నర్ ఆకాంక్షించారు. ప్రత్యేకంగా గవర్నర్ చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించారు.

## చేజర్ల పరామర్శలు



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** కోవూరులోని రాళ్లమిట్ట ప్రాంతానికి చెందిన జి. పెద నరసింహులు ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు సోమవారం వారి కుటుంబ సభ్యులను జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పరామ ర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను తెలు సుకుని వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కె. పద్మమ్మ, టీడీపీ నాయకులు శివకుమార్, నరసింహ, విజయ్, నరసింహారావు, అశోక్, హరి, రవి, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఫలితాలపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** రానున్న విద్యా సంవత్సరంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నూరుశాతం ఫలితాల సాధనే ధ్యేయంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించడం జరిగిందని కోవూరు ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ తెలిపారు. సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తమ పరిధిలో మొత్తం 73 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 43 మంది ఉత్తీర్ణత సాధించి 61 శాతం ఫలితాలు రావడం జరిగిందన్నారు. అదేవిధంగా చిన్న చెరుకూరులోని బాలికల, బాలుర వసతి గృహాలు పల్లిపాడు వసతి గృహంలో నూరుశాతం ఫలితాలు సాధించాయన్నారు. అదేవిధంగా పాటూరు వసతి గృహం 80 శాతం, కోవూరు బాలికల వసతి గృహం 70 శాతం ఫలితాలు సాధించాయన్నారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి ప్రణాళికాబద్ధంగా రూపొందించి తద్వారా ఉత్తీర్ణత శాతాన్ని ఘనీయంగా పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## నాడు-నేడు పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, మే 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులు మరింత వేగవంతం కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు జూన్ 12వ తేది లోగా పూర్తయ్యేలా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి రోజూ వారి పనిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీడీవో శ్రీహరి, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎస్ఎస్ఏ ఏఈ ప్రవీణ్‌లు ఉన్నారు.

## కావలి ఖ్యాతిని ఇనుమడింపజేసిన రెడ్‌క్రాస్ సేవలు



**కావలి, మే 8 ప్రభాతవార్త** కావలి ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన ఘనత కావలి రెడ్‌క్రాస్‌కు దక్కిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో సోమవారం ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాలను ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవ లు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయన్నారు. అనేక అవార్డులు దక్కడంతో కావలి ప్రతిష్టను ఈ సేవలు పెంచాయన్నారు.గుజరాత్ భూ కంపం, కేరళ, చెన్నై, కర్నూలు వరదలు, ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ వాలంటీర్లు సకా లంలో స్పందించి బాధితులకు అత్యుతన్నత సేవలందించి ఆ ప్రాంతవాసుల ప్రశంసలు అందు కున్నా రన్నారు. డాక్టర్ లక్ష్మినంసారెడ్డి, కనమర్లపూడి కోటేశ్వరరావు, మాగుంట పార్వతమ్మల సహకారంతో ప్రారం భించిన రక్త కేంద్రం రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. రక్త కేంద్రం ఆధునీకరణకు తనవంతు ఆర్థిక సహకారం అందించానని తెలిపారు.ఇకపై కూడా కావలి రెడ్‌క్రాస్‌కు తన సంపూర్ణ సహకారం వుంటుందని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. రెడ్‌క్రాస్ ఉద్యమ స్థాపకులు సర్ హెనరీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జన్మదిన కేక్‌ను కట్ చేసి అందరికి అందజేశారు.

అలరించిన రెడ్‌క్రాస్ కవాతు... ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వాలంటీర్ల ర్యాలీ కావలిని ఎంతగానో ఆకర్షించింది. ఈ ర్యాలీకి కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఎరుపు రంగు రెడ్‌క్రాస్ జాకెట్లను ధరించిన వాలంటీర్లు ఈ ర్యాలీలో ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమాలలో కావలి రెడ్‌క్రాస్ బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, దాకారపు రవిప్రకాష్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, పార్వతిశంకర్, మాకినేని అరుణ, జమున, మధురాంతకం నళిని, షమా రహీంబేగం, సాయితేజ, మధుసూర్య, హనుమకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రత్నం ర్యాంకర్లకు అభినందన



**నెల్లూరు,మే8 ప్రభాతవార్త-విద్య**2023 - పదవ తరగతి ఫలితాల్లో నగరంలోని స్థానిక డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. కె.నిహారిక, ఎస్‌కె.రఫీ అహ్మద్‌లు 591 మార్కులు సాధించి ప్రాథశాల ప్రథమస్థానాన్నికైవశం చేసుకున్నారు. అలాగే జి.స్వర్ణహారిక 590మార్కులతో ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో సోమవారం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్స్ డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు మాట్లాడుతు ఒత్తిడి లేని విద్యను అనుభవం కలిగిన అధ్యాపకులచే అంధించటమే ఇంతటి జయాలకు కారణమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రత్నం విద్యాసంస్థల జీఎం రామూర్తి నాయుడు మాట్లాడుతు తమ విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమంగా నిలువటం గర్వకారణమన్నారు. 590కిపైగా మార్కులను 3 విద్యార్థులు సాధించారని, 580కిపైగా మార్కులను 18మంది సాధించటం జరిగందన్నారు. 570కిపైగా మార్కులను 41మంది, 560కిపైగా మార్కులను 61మంది సాధించి సత్తా చాటారన్నారు. ఇంతటి విజయాలకు సాధించేందుకు కృషిచేసిన అందరికి ఆయన అభినందలను తెలిపారు. అనంతరం ర్యాంకులు సాధించిన వారికి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బం.ది తదితరులుపాల్గొన్నారు.

## రామేశ్వరం తరలిన గిరిజనులు



**వింజమూరు,మే8ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గంలోని ఆంజనేయస్వామి గిరిజన భక్త బృందం సోమవారం రామేశ్వరం, కంచి యాత్రకు బయలుదేరారు. స్థానిక జిబికెఆర్ ఎస్టీకాలనీ లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ కదిరి వెంకటరంగారావ్, సనాతన ఫౌండేషన్ నియోజకవర్గ అధ్యక్షులు , నియోజకవర్గ కిసాన్‌మోర్చా అధ్యక్షులు మాల్యాద్రి నాయుడులు హాజరయ్యారు. ఆంజనేయస్వామి భక్త బృందం అధ్యక్షురాలు నూతలపాటి జయలక్ష్మి ఆధ్వర్యంలో స్వామికి పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి మాలతో రామేశ్వరం బయలుదేరారు. ఈకార్యక్రమంలో హరిగోపాల్‌రెడ్డి, చిన్నికృష్ణయ్య, శివారెడ్డి, సాగర్ , వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గులకరాయి మట్టి తరలింపుపై మహిళలు ఆందోళన



**అనంతసాగరం,మే8ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని సోమశిల గ్రామంలో ఉత్తరకాలువ పై భాగాన ఉన్న గులకరాయి మట్టి అక్రమ తరలింపుపై సోమవారం హిల్‌కాలనీ మహిళలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా హిల్ కాలనీ మహిళలు మాట్లాడుతూ గులకరాళ్ళుమట్టిని మాగృహాల మధ్య రహదారిలో రాత్రి పగలు తేడా లేకుండా ట్రాక్టర్‌తో తరలిస్తున్నారన్నారు. రాత్రిళ్ళు ట్రాక్టర్ల శబ్ధానికి నిద్రలేకుండా పోతోందని , దుమ్ము,ధూళితో ఇబ్బంది పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారం గురించి తెలిసిన సంబంధిత అధికారులు మౌనంగా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రసన్న



**కోవూరు మే 8 ప్రభాతవార్త** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు పలు విషయాలు చర్చించారు.

## వీవర్స్‌కాలనీలో పర్యటించిన జనసేన జిల్లా అధ్యక్షులు



**నెల్లూరు,మే8 ప్రభాతవార్త-విద్య** జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ఆపార్టీ జిల్లా అధ్యక్షులు మను క్రాంత్ చెన్నారెడ్డి సోమవారం నగరంలోని స్థానిక ఏడవ డివిజన్ పరిధిలోని శెట్టిగుంటరోడ్డు, వీవర్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికలు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకమన్నారు. గత ఎన్నికల్లో అనేక మెసపూరిత వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రజలను అన్ని విధాల మోసగించిందన్నారు. కులం,మతం, వర్గం, ఇలా అన్నీవర్గాల వారు పాలన చేతగాని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనవసరపు సంక్షేమాన్ని ప్రజలపై రుద్ది రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి దాపు రించిందని, ఎద్దేవా చేశారు. నగరం నుండి ఎమ్మెల్యేగా ఎంపికైన అనిల్ మూడు సంవత్సరాలు మంత్రిగా ఉన్నా రాష్ట్రానికి గానీ, నగరానికి గానీ చేసింది శూన్యమన్నారు.రాష్ట్రాభివృద్ధికి కాంక్షించే అందరూ రానున్న ఎన్నికల్లో తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు. నాయులు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో సందడి చేసిన ఉగ్రం చిత్రం యూనిట్

**కావలి రూరల్, మే 8 ప్రభాతవార్త** నూతనంగా విడుదలైన ఉగ్రం సినిమా సూపర్ హిట్ అయిన సందర్భంగా సోమవారం కావలి స్రవంతి ఏసి థియేటర్‌కు ఆ చిత్రం హీరో చలాకి కింగ్ అల్లరి నరేష్, హీరోయిన్ మిర్నామీనన్, డైరెక్టర్ విజయ్ కనకమేడలలు విచ్చేశారు. ఈ సందర్భంగా థియేటర్ యాజమాన్యం భారీగా బాణాసంచా కాలుస్తూ పూలవర్షంతో వారిని ముంచెత్తారు.అనంతరం హీరో అల్లరి నరేష్, హీరోయిన్ మిర్నా మీనన్, డైరెక్టర్ విజయ్ కనకమేడలలు ఉగ్రం చిత్రం ఇంత ఘన విజయం సాధించడం పట్ల ప్రేక్షకులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. హీరో అల్లరి నరేష్ చిత్రంలోని కొన్ని డైలాగులు చెప్పి అందర్నిఆకట్టుకున్నారు.

## శ్యామ్ అండ్ రామ్ ఎలక్ట్రానిక్స్ అధినేత రమేష్ కన్నుమూత



**కావలి, మే 8 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్యామ్ అండ్ రామ్ ఎలక్ట్రానిక్స్ షాపు అధినేత, ఆర్యవైశ్య ప్రముఖుడు, చిరంజీవి ఫ్యాన్స్ కావలి పట్టణ మాజీ అధ్యక్షులు కొత్త రమేష్(55) కన్నుమూశారు. సోమవారం ఆయన అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య జరిగాయి. కావలి పట్టణంలో ఎంతో మంచి వ్యక్తిగా పేరుతెచ్చుకొని అందరి వాడుగా మన్ననలు పొందిన కొత్త రమేష్ గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు జీర్ణించుకోలేకపోయారు. ప్రముఖ వ్యాపారి కొత్త రమేష్ మృతదేహాన్ని పట్టణంలోని పలు రంగాల్లోని ప్రముఖులు, వ్యాపారస్తులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన మంచితనాన్ని కొనియాడారు. చిన్న వయసులో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు.

## గడపగడపకు మన ప్రభుత్వం ఎంతో సంతృప్తి కలిగిస్తుంది



**కలువాయి మే 8 ప్రభాతవార్త** రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమపథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడగడపకు మన ప్రభుత్వం అద్భుతంగా ఉందని వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌చార్జి నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులతో మమేకమై సంయుక్తంగా కలిసి నిర్వహిస్తున్న గడగడపకు మన ప్రభుత్వం ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని దీనిద్వారా ప్రజలను కలిసి వారు తెలుపుతున్న ఆనందాన్ని వారితో పంచుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. సోమవారం చీపినాపి గ్రామంలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న రాంకుమార్‌రెడ్డి కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమపథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్దిని అదే విధంగా వారికి ఉన్న సమస్యలుగురింఇ రాంకుమార్‌రెడ్డి తెలుసుకున్నారు.గ్రామంలో ప్రజలు కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని రాగా సంబంధింత అధికారుల ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ముందుగా గ్రామానికి వచ్చిన ఆయనను నాయకులు,కార్యకర్తలు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో మండలాధ్యక్షురాలు ఆర్ లక్ష్మీదేవి, మండల ఉపాధ్యాక్షులు పంగా పెంచలనరసారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,చల్లారఘురామిరెడ్డి,మేకపాటి వెంకటనరసారెడ్డి,చీపినాపి ఎంపిటిసి సంకల వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్‌లు,పటాపంచల కృష్ణయ్య, సంకల సరస్వతీ, నాయకులు,సంకల నరసింహులు యాదవ్,పల్లా నరసింహులు, కె .దశరదరామయ్య, పల్లాపు అంకయ్య, అన్ని శాఖల అధికారులు గ్రామ వార్డు వాలింటరీలు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## కామాక్షితాయి బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

**బుచ్చి మే 8 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి బ్రహ్మోత్సవాలకు సంబంధించి గోడపత్రికను ఆలయ చైర్మెన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు ,పాలక మండలి సభ్యులు,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈనెల 10నుండి 20వ తేది వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, గుమ్మ రఘురామయ్య, ఆములూరు విమల,గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ముంగరశివకుమార్, ఎక్స్‌అఫిషియా సభ్యులు శ్రీశైలం శశిశేఖర్‌శర్మ, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 33వ వార్డు లబ్దిదారులకు టిడ్కో గృహాల ఒరిజనల్ పత్రాలు అందజేత

**కావలి రూరల్, మే 8 ప్రభాతవార్త** కావలి పట్టణ 33వ వార్డులోని లబ్దిదారులకు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డు వైసిపి ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎవిఎస్ కళ్యాణమండపంలో మద్దూరుపాడులోని టిడ్కో గృహాల ఒరిజనల్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అమరా వేదగిరి మాట్లాడుతూ ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించాలన్న సంకల్పంతో లబ్దిదారులకు టిడ్కో గృహాలకు సంబంధించిన ఒరిజనల్ పత్రాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ మురళీకృష్ణ, వార్డు వైసిపి నాయకులు కందిశెట్టి రాఘవేంద్ర, చిల్లర నరసింహారావు, రాగం రమాదేవి, గురజాల రవి, సచివాలయ కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## కావలి పట్టణంలో తాగునీటి సమస్యను తక్షణం పరిష్కరించాలి

**కావలి, మే 8 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని పలు ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం తల్లడిల్లిపోతున్నారని తక్షణం ఈ సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ను సిపియం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం పెంచలయ్య మాట్లాడారు. పట్టణ ప్రజలకు మూడు రోజులకు ఒకసారి అరకొర తాగునీటిని మున్సిపల్ అధికారులు సరఫరా చేస్తున్నారన్నారు. పట్టణంలోని ముసునూరు, చంద్రబాబునగర్, ఇందిరమ్మ కాలనీలు, బుడమగుంట కాలనీ, సుజాతనగర్, వెంగాయగారిపాళెం తదితర ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువగా వుందన్నారు. నీటి ట్యాంకర్లు ఒక్కో కాలనీకి వచ్చేసరికి ఐదు రోజులు పడుతుందన్నారు. చాలిచాలని నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యం రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు పనులకు పోలేక నీటి కోసం నిరీక్షణ చేస్తున్నారన్నారు. మున్సిపల్ అధికారులు ఈ విషయంలో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు.చెత్త, ఇంటి పన్ను, నీటి పన్ను, యూజర్ చార్జీల పేరుతో మున్సిపల్ అధికారులు డబ్బులు గుంజుతున్నారే తప్ప నీటి సమస్యను పరిష్కరించడం లేదని దుయ్యబట్టారు. అమృత పథకం కింద దాదాపు 200 కోట్ల రూపాయల నిధులు వచ్చినప్పటికీ నీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. పాలకుల, అధికారుల వైఫల్యమే అందుకు కారణమన్నారు. వెంటనే నీటి సమస్య పరిష్కరించపోతే ప్రజలతో ఆందోళన చేపడతామని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నేతలు వై.కృష్ణమోహన్, మధుసూదన్‌రావు, వి.బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



## స్పందన అర్జీదారులకు భోజన ప్యాకెట్ల కౌంటర్‌ని ప్రారంభించిన ఆర్డీవో

**కావలి, మే 8 ప్రభాతవార్త** ప్రతి సోమవారం జరుగుతున్న స్పందన అర్జీదారులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్ తెలిపారు. సోమవరం కావలి ఆర్డీవో కార్యాలయంలో అర్జీదారులకు భోజన ప్యాకెట్లు అందజేసే కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు.కావలి రెడ్‌క్రాస్ సంస్థ ప్రతి సోమవారం అర్జీదారులకు భోజనం అందజేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. అర్జీదారులకు భోజన ఏర్పాట్లు కల్పించిన దాత డాక్టర్ బెజవాడ రవికుమార్‌కు ఆర్డీవో ప్రత్యేకంగా